# క్రీస్తు పునరుత్థాన దేహం

అనేక రహస్యాలు పునరుత్థానం చుట్టు అవరించియున్నాయి. క్రీస్తు పునరుత్థాన శరీర స్వభావము ఒక చిన్న మర్మమైయుంది.

మొదట, అది భౌతిక కాయమన్న వాస్తవాన్ని మనం అర్థం చేసికోవాలి. పునరుత్థాన ప్రభువు వారి ఊహావలన కల్పింపబడిన (వ్యక్తి), కాదని ప్రతి ఒక్కరు ఎరగాలని ఆయన అపొస్తలులను కోరుకున్నారు. వారు కలగన్నవారు కారు, దర్శనాన్ని చూచినవారూ కారు. వారు ఒక ఆత్మనో భూతాన్నో చూచినవారు కూడా కారు. ఆయన పునరుత్థానము తరువాత, చూడగలిగిన దేహము ఆయనకుంది (యోహాను 20:14, 20; అపొ. 10:40). "ఎముకలు మాంసము గల" శరీరమే ఆయనకుంది (లూకా 24:39). భూమిమీద నడచిన దేహం ఆయనకుంది (లూకా 24:15). ఆయనను తాకి చూడవచ్చు (మత్తయి 28:9; లూకా 24:39). మాట్లాడగల (లూకా 24:17) భుజించగల (లూకా 24:41–43; అపొ. 10:41) దేహం ఆయనకుంది. సిలువలో ఆయన అనుభవించిన అతి కఠోరమైన గాయాలు నిలుపుకోగల దేహం ఆయనకుంది (యోహాను 20:20, 25, 27).

అదే సమయంలో, అది అసాధారణమైన దేహమైయుంది. తలుపులు బిగించుకొని తన శిష్యులు కూర్చుండిన గదిలోనికి, క్రీస్తు వచ్చి "వారి మధ్య నిలువగలిగారు" (యోహాను 20:19, 26). అంటే గట్టి చెక్కలో గుండా ఆయన దేహము నడువగలిగింది[1] Homer Hailey యిలా రాశాడు,

> (యోహాను 20:19, 26లో) "మూయబడిన" అనే పదం *kleio*, "మూయు, బిగించు, అడ్డగించు" నుండి వచ్చింది (Arndt and Gingrich[2]). క్రొత్త నిబంధనలో ఈ పదము సాధారణంగా ఏదైనా మూయబడి, తెరువబడ వల్లపడని భావనను సూచిస్తుంది, అంటే తాళమువేయబడింది లేక బిగింపబడింది (మత్తయి 25:10; లూకా 11:7; అపొ. 21:30; ప్రకటన 3:7, 8; 23:3; 21:25లను చూడు). ఆయన తలుపులలో దేనిగుండా ప్రవేశింపక, తటాలున గదిలో యేసు కన్పించినట్టు (ప్రత్యక్షమైనట్టు) సందేశం సూచిస్తుంది.[3]

క్లెయొపాయు అతని సహచరుడు క్రీస్తును గుర్తించిన తోడనే, "ఆయన వారికి అదృశ్యుడాయెను" (లూకా 24:31). John F. Carter యిలా రాశాడు, "ఆయన మరణానికి ముందున్న దేహమునకు లేని గుణములను శక్తులను ఆయన పునరుత్థానము తరువాత, యేసు దేహము కలిగియున్నది."[4] ఇచ్చిన ఉదాహరణలకు తోడు, కార్టర్ దీన్ని చేర్చాడు "వ్యక్తులకు గాని లేక గుమికూడినవారికి గాని కొద్ది విరామాల్లో ఆయన కన్పిస్తారు, మరి యింకెవరికైనా కన్పించక ముందు దినాల తరబడి ఆయన అదృశ్యంగా ఉండిపోతారు."[5]

క్రీస్తు దేహం కొంచెం భిన్నంగా కన్పించవచ్చు లేదా తన ఉద్దేశం నెరవేర్చుకొనడానికి అవసరమైనట్టు ఆయన దాన్ని మార్చుకొననువచ్చు[6] మార్కు 16:12 ప్రకారం, "ఆయన మారురూపముగలవాడై ప్రత్యక్షమాయెను" అది ఎమ్మాయు మార్గంలో జరిగింది. RSV "వేరొక రూపము" అని అంది. "ఇంతకుముందు ఉన్న రూపముననే ఆయన ఉండలేదు" అని The New Century Version అంది. "ఆయన తన రూపాన్ని (ఆకారాన్ని) మార్చుకున్నాడు" అని The New Living Translation అంటుంది. ఏమైనా సరే, తన మరణానికి ముందు యేసునెరిగినవారు, ఆయన మృతులలోనుండి లేచిన తరువాత తొలి చూపులోనే ఆయనను గుర్తించలేదు (లూకా 24:16; యోహాను 20:14).

"[క్రీస్తు పునరుత్థాన దేహంలో] ఈ జీవితకాలంలో స్త్రీ పురుషుల లక్షణములను తెలుపురీతిగా, ఆయన పరిమితులకు లోనైనవాడు కాదు – ఆయన మరణానికి ముందున్న లక్షణములు నిజంగా, [వేరు] అన్నట్టు"[7] కార్టర్ తీర్మానించాడు. "ఆయన దేహము *eschatological*[8] అంటే, మహిమాన్విత దేహంగా రూపాంతరం పొందింది"[9] అని Robert Culver రాశాడు. కల్వరి పద ప్రయోగం "మహిమగల తన శరీరము" అనే ఫిలిప్పీ. 3:21నుండి వచ్చియుండవచ్చు. "క్రీస్తు [పునరుత్థాన దేహపు] గుణగణములు శక్తులు ఆత్మ సంబంధమైన శరీరమని పౌలు పిలచిన (1 కొరింథీ. 15:44) గురుతులను నిస్సందేహముగా కలిగియున్న"ట్టు అభిప్రాయపడ్డాడు.[10]

క్రీస్తు పునరుత్థాన దేహానికిని మన పునరుత్థానము తరువాత మనకు ఉండబోవు ఆత్మసంబంధమైన శరీరములకును దగ్గర సంబంధం ఉండవచ్చు. ఆత్మసంబంధమైన శరీరముపై పౌలు బోధయొక్క క్లుప్త సంగ్రహం యిక్కడ ఉంది. మృతులలోనుండి మనం లేపబడిన తరువాత, మనం దేహములేని ఆత్మలమైయుండం; కాని మనకు నూతన దేహాలు వస్తాయి (2 కొరింథీ. 4:16–5:4 చూడు).[11] 1 కొరింథీ. 15లో పౌలు పునరుత్థాన శరీరాన్ని వర్ణించాడు (35వ వచనం చూడు). నూతన "ఆత్మసంబంధమైన" దేహము, ఏదో ఒక విధంగా పాత "ప్రకృతి సంబంధమైన" శరీరంతో సంబంధం కలిగియుంటుంది (38–41 వచనాలు). ఎత్తబడడం అనే పోలికను ఉపయోగించి, పౌలు యిలా రాశాడు,

> మృతుల పునరుత్థానమును ఆలాగే శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును; ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును. బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును; ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధమైన శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరము కూడా ఉన్నది (42–44 వచనాలు).

మనం చనిపోయినా, బ్రదికియున్నా క్రీస్తు ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, మన దేహాలు "మార్పు" పొందుతాయి (51–54 వచనాలు). నీవు నేను పునరుత్థాన శరీరాలను పొందినప్పుడే.

ప్రభువువారి పునరుత్థాన దేహమునకును మనము పొందబోయే ఆత్మసంబంధమైన దేహాలకును మధ్యగల సమానాంతరాలను మనం చూడగలం – గాని ఒక్క తేటైన వ్యత్యాసాన్ని మనం గమనించాలి. క్రీస్తు పునరుత్థాన దేహానికి "మాంసము ఎముకలు"

ఉన్నట్టు ఆయన నొక్కి చెప్పగా (లూకా 24:39), “రక్త మాంసములు దేవుని రాజ్యమును ఆక్రమించుకొననేరవు” అని పౌలు రాశాడు (1 కొరింథీ. 15:50). “మాంసమును ఎముకలను” అనడంలో ప్రభువు “దేహము”[12] అనడానికి బదులుగా ఉపయోగించి యుండవచ్చు. మరొక అవకాశమేమంటే – క్రీస్తు నలభై రోజులలో దాల్చిన శరీరము, ఆయన కడపటి అద్వితీయ మహిమాన్విత దేహమే అయి ఉండవచ్చు. తన ఆరోహణానికి శిష్యులను తయారు చేయుటకు గాను వారితో కలిసిమెలసి యుండడానికి ఆయన ఈ దేహాన్ని అంగీకరించియున్నాడు. అలాగైతే, ఆయన అసలైన దివ్య దేహం, తన తండ్రియొద్దకు ఆరోహణమై పోయేటప్పుడు సంపూర్ణంగా మార్పుచెందియుండవచ్చు.[13]

అలా అన్న తరువాత, క్రీస్తు యొక్క పునరుత్థాన దేహాన్ని గూర్చి మనం ఏమి తెలిసికొనవచ్చు? అది అసాధారణమైన దేహం, అయితే అది నిజమైన దేహమే. మృతులలోనుండి ఆయన నిజముగా లేపబడియున్నాడని మనకుగల విశ్వాసం చెబుతుంది. ఇంతకు కావలసింది అదే.

---

సూచనలు

[1]ఆయన తలుపు తట్టగా ఎవరో తీసియుంటారని ఒక వ్యక్తి అన్నాడు. ఆలాటి భూలోక సంబంధమైన ప్రవేశం, లూకా 24:36, 37లో వంటి ప్రతిచర్యను కలిగించజాలదు. [2]Hailey's - Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 2ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957). [3]Homer Hailey, *That You May Believe: Studies in the Gospel of John* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 145. [4]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 341. [5]Ibid. [6]రూపాంతర సమయంలో జరిగినట్టు, కొన్నిసార్లు, ఆయన దేవత్వం “ప్రదర్శించబడింది.” [7]Carter, 341. [8]“Eschatology” లోకాంతపు పఠనం *(logos) Eschatos*? తీర్పు, పరలోకము, నరకము అనేవాటిని గూర్చి ప్రకటన – క్రీస్తు వచ్చినప్పుడు … ? [9]Robert Duncan Culver, *The Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 267. [10]Carter, 341.

[11]ఆత్మకు ఆత్మసంబంధమైన దేహానికి నాకు వ్యత్యాసం తెలియదు. కాని సంపూర్ణంగా పని చేయడానికిని వాటి నిత్యగమ్యాన్ని నెరవేర్చడానికిని మన ఆత్మ దేహం “ధరింపజేయ”వలసినదై ఉంటుంది. [12]“నేను భూతమును కాదు, నన్ను ముట్టి చూడుడి, నాకున్నట్టు మీరు చూచుచున్న విధంగా భూతాలకు దేహాలు ఉండవు!” (Living Bible లూకా 24:39). [13]ఆరోహణం గూర్చిన ఎక్కువ వివరాలకు “గుడ్ బై – మరియు హలో!” అనే పాఠాన్ని ఈ సంచికలో చూడు.